# TELANGANA MOOD REPORT 2023






PEOPLES PULSE

*an ear to the ground*

# TELANGANA MOOD REPORT - 2023

## July - 2023

PEOPLES PULSE
*an ear to the ground*

# తెలంగాణ ఓటరు మనసులో ఏముంది?

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి సమయం దగ్గర పడుతున్నది. 'తెలంగాణలో ఎగిరేది కాషాయ జెండానే' అని బీజేపీ నాయకులు, 'తెలంగాణలోనూ కర్నాటక ఫలితమే రిపీట్ అవుతుంద'ని కాంగ్రెస్ నాయకులు, "హ్యాట్రిక్" కొట్టబోతున్నాం అని బీఆర్ఎస్ నాయకులు సమర శంఖాలు పూరిస్తున్నారు. తమ పార్టీ గెలుస్తుందని ఆ పార్టీ నాయకుల మనసుల్లో ఉంది. కానీ, "ఓటరు మనసులో ఏముందో" తెలుసుకోకుండానే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతలు ఊహల్లో విహరిస్తున్నారు.

ప్రజలనాడి తెలుసుకోవడానికి పీపుల్స్ పల్స్ సంస్థ పన్నెండేళ్లుగా తెలుగు రాష్ట్రాలతో సహా దేశ వ్యాప్తంగా అనేక సర్వేలు చేస్తున్నది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, వివిధ రాజకీయ పార్టీలపై ప్రజల మనోభావాలను తెలుసుకోవడంతోపాటు వాటి పూర్వపరాలను శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషిస్తూ ఎన్నికల ఫలితాలకు దగ్గరగా నివేదికలు, ఎగ్జిట్ పోల్స్ పీపుల్స్‌పల్స్ సంస్థ వెల్లడిస్తోంది.

తెలంగాణ రాష్ట్రంలో మరో నాలుగు నెలల్లో జరగనున్న శాసనసభ ఎన్నికలపై పీపుల్స్‌పల్స్ సంస్థ గత మూడు నెలలుగా క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నది. రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్‌పై ప్రజల్లో అసంతృప్తి ఉందని ఈ అధ్యయనంలో తేలింది. మెజారిటీ సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉందనడానికి స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ప్రజలు వీరిపై మొహమాటం లేకుండా పెదవి విరుస్తున్నా, ఆ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకునే స్థితిలో ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలు లేవు. ఇదే సందర్భంలో రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీని గద్దె దింపి మరొకరికి అవకాశం ఇవ్వాలని కూడా ప్రజలు కోరుకోవడం లేదు.

Flat No.402, Surabhi Complex, 5th floor, Opp: Lotus Hospital, Lakdikapool, Khairathabad,
HYDERABAD - 500 004, peoplespulse.hyd@gmail.com

## సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత

సిట్టింగు ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉన్నా, 40 శాతానికి పైగా ప్రజలు కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు. అయితే, ముఖ్యమంత్రి అభ్యర్థితో పాటు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు ప్రతిష్టలు కూడా ఎన్నికల విజయంలో కీలక పాత్ర పోషిస్తాయి. 'ఓటు వేసేటప్పుడు దేన్ని చూస్తారు?' అని 2018లో చేసిన ఒక సర్వేలో అడిగినప్పుడు 43 శాతం మంది అభ్యర్థిని చూసి వేస్తామంటే, 27 శాతం మంది పార్టీని, 21 శాతం మంది ముఖ్యమంత్రి అభ్యర్థిని చూసి ఓటు వేస్తామని చెప్పారు. దీనికి తగ్గట్టుగానే 2018 ఎన్నికల్లో 63 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో బీఆర్ఎస్ ఐదుగురు అభ్యర్థులను మారిస్తే, ఐదుగురూ గెలిచారు. ఆ ఎన్నికల్లో 14 మంది సిట్టింగులు ఓడిపోగా, వీరిలో నలుగురు క్యాబినెట్ మంత్రులు, శాసనసభ స్పీకర్ కూడా ఉన్నారు.

2018లో కాంగ్రెస్ నుంచి 12 మంది సిట్టింగులు పోటీ చేస్తే, ఇద్దరే గెలిచారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క తప్ప స్వయం ప్రకటిత సీఎం అభ్యర్థులంతా ఓటమి పాలయ్యారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులను మార్చకపోవడం వల్లే బీజేపీ లాభపడింది. పోటీ చేసే అభ్యర్థి ఎంత కీలకమో చెప్పడానికి ఈఉదంతాలే నిదర్శనం! సిట్టింగ్ ఎమ్మెల్యేల మీద ఉన్న వ్యతిరేకతను పసిగట్టిన కాంగ్రెస్, బీజేపీ ఇతర పార్టీ నాయకులు ... "మీ పాలన మీద నమ్మకముంటే, సిట్టింగులకు టికెట్ ఇచ్చి గెలవండి" అని బీఆర్ఎస్‌కి సవాల్ విసురుతున్నారు. కాబట్టి, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంతమంది సిట్టింగులను మారుస్తుంది? వాళ్లను మారిస్తే, చెలరేగే అసంతృప్తిని ఎలా చల్లారుస్తారనేది బీఆర్ఎస్ నాయకత్వం మీద, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పెద్ద సవాల్ .

## కాంగ్రెస్‌కు అంత సీన్ లేదా..?

కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో కూడా అధికారంలోకి వచ్చేశామని కాంగ్రెస్ నాయకులు పగటి కలలు కంటున్నారు. కానీ, మూలాలకు వెళ్లి చూస్తే తెలంగాణలో అధికారంలోకి వచ్చేంత బలం కాంగ్రెస్‌కి ఎప్పుడూ లేదు. 2009లో ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కూడా తెలంగాణ ప్రాంతంలోని 119 సీట్లలో కాంగ్రెస్ 50 సీట్లు మాత్రమే గెలిచింది. అంటే, మ్యాజిక్ ఫిగర్ 61కి 2009 నుంచీ దూరంగానే ఉంది.

తెలంగాణ ఇస్తే రాష్ట్రంలోని 16 ఎంపీ సీట్లను కానుకగా ఇస్తామని కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీని నమ్మించారు. సీఎస్డీఎస్–లోక్ నీతి డేటా ప్రకారం 2014లో తెలంగాణ రావడానికి కారణం ఎవరని అడిగినప్పుడు, 44 శాతం మంది కాంగ్రెస్ పార్టీకి క్రెడిట్ ఇవ్వగా, 18 శాతం మందే బీఆర్ఎస్‌కి ఇచ్చారు. అదే సర్వేలో తెలంగాణకు ముఖ్యమంత్రి ఎవరైతే బాగుంటుంది? అడిగినప్పుడు 56 శాతం మంది కేసీఆర్ కావాలని ప్రజలు కోరుకున్నారు. దీన్ని బట్టి తెలంగాణలో కేసీఆర్‌కు సరితూగే నాయకుడు కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీల్లో లేరన్నది స్పష్టమౌతోంది.

తెలంగాణలో కాంగ్రెస్‌కి సమ్మోహనశక్తి కలిగిన నాయకుడు లేకపోవడం ఒక లోటుగా మిగిలిపోయింది. 2009లో డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి మరణానంతరం తెలంగాణలో జరిగిన అన్ని ఉపఎన్నికలు, రెండు సాధారణ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోయింది. 2009, 2014, 2018 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ 52 స్థానాల్లో వరుసగా ఓడిపోతూ వస్తున్నది.

2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ 75 జెడ్పీటీసీలతో సరిపెట్టుకోగా, బీఆర్ఎస్ ఏకంగా 446 స్థానాల్లో గెలిచింది. బీజేపీకి 8 స్థానాలే దక్కాయి. బీఆర్ఎస్ 3556 ఎంపీటీసీ స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 1377, బీజేపీ 211 స్థానాలకు పరిమితమయ్యాయి. 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 7774, కాంగ్రెస్ 2709, బీజేపీ 163 స్థానాలు గెలిచాయి. 2009 తర్వాత జరిగిన ఏ ఎన్నికల ఫలితాలను చూసినా, బీఆర్ఎస్ గ్రామస్థాయి నుంచి బలపడుతుండగా, కాంగ్రెస్ బలం దిగజారుతోంది.

బీఆర్ఎస్ పార్టీ గ్రామస్థాయి నుండి పటిష్టవంతంగా ఉండటం వల్లే 2018లో 50 శాతానికి పైగా ఓట్లతో ఆ పార్టీ 51 ఎమ్మెల్యేలను గెలుచుకుంటే, కాంగ్రెస్ కేవలం 6 సీట్లలోనే 50 శాతానికి పైగా ఓట్లను సాధించగలిగింది. పైగా, 2018లో గెలిచిన 19 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో 12 మంది పార్టీ ఫిరాయించారు. ఉప ఎన్నికలో మరో సీటు కోల్పోయి చివరికి ఐదుగురే మిగిలారు. 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన నాయకులు పార్టీ మారడం వల్ల వచ్చే ఎన్నికల్లో కూడా వీరు ఎంతవరకు పార్టీలో కొనసాగుతారనే అనుమానం ప్రజల్లో ఉంది. ఈ అనుమానం తీర్చడానికి కాంగ్రెస్ ఇప్పటివరకూ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. పైగా, వరుసగా పలు ఎన్నికల్లో, ఇన్ని స్థానాల్లో ఎందుకు ఓడిపోతున్నామని ఆత్మపరిశీలన చేసుకోకుండా, రాబోయే ఎన్నికల్లో అధికారంలో వస్తామని ఇక్కడ నేతలు ఉత్తరకుమార ప్రగల్భాలు పలుకుతున్నారు.

2018లో ఓడిపోవడానికి కారణాలేంటో విశ్లేశించుకోకుండా, కేవలం చంద్రబాబుతో పొత్తుపెట్టుకోవడం వల్లే పుట్టి మునిగిందని కాంగ్రెస్ నాయకులు క్లబ్బుల్లో కబుర్లు చెప్పుకుంటారు. కానీ, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో చంద్రబాబు కలవడాన్ని 41 శాతం మంది ప్రజలు స్వాగతించగా, 35 శాతం మంది వ్యతిరేకించారు. దీంతో కొన్ని ప్రాంతాల్లో బలంగా ఉన్న టీడీపీ క్యాడర్ వల్లే కాంగ్రెస్‌కి ఇంకా కొన్ని సీట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ నియమించుకున్న వ్యూహకర్త సునిల్‌కనుగోలు నివేదిక ప్రకారం కూడా దాదాపు 45 అసెంబ్లీ స్థానాల్లో పార్టీ పరిస్థితి ఏ మాత్రం ఆశాజనకంగా లేదు. వీటన్నింటినీ పరిశీలిస్తే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సీట్లు పెరిగినా అధికారంలోకి వచ్చే అవకాశాలు లేనట్లు స్పష్టమౌతోంది. కాంగ్రెస్ పార్టీ 30-35 సీట్ల మధ్య ఆగిపోవచ్చు.

## సామాజికవర్గాల వారిగా మద్దతు ...

ఎన్నికల రాజకీయాల్లో సామాజికవర్గాల పాత్ర అత్యంత కీలకమైంది. వివిధ సామాజికవర్గాల మద్దతును కూడగట్టడంలో బీఆర్ఎస్ నాయకత్వం సఫలీకృతం అయ్యింది. 'కాంగ్రెస్ అంటే రెడ్లదే' అనే మాట చాలా విరివిగా వినపడుతుంటుంది. కానీ, 2014 ఎన్నికల్లో కేవలం 7 శాతం మంది రెడ్లు కాంగ్రెస్‌కి ఓటు వేయగా, 52 శాతం మంది బీఆర్ఎస్ వైపు నిలబడ్డారు. 2018 ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి రిపీట్ అయ్యింది. 2018లో కాంగ్రెస్‌కి బీసీలు కూడా దూరమయ్యారు. 2018లో 29 శాతం మంది బీసీలు కాంగ్రెస్‌కి ఓటు వేయగా, 50 శాతం మంది బీఆర్ఎస్‌కి, 9 శాతం మంది బీజేపీకి ఓటేశారు. ఎస్సీలు బీఆర్ఎస్‌కి 53 శాతం, కాంగ్రెస్‌కి 30 శాతం, బీజేపీకి 4 శాతం ఓట్లు వేశారు. ఎస్టీల్లో బీఆర్ఎస్‌కి 43 శాతం, కాంగ్రెస్‌కి 42 శాతం, బీజేపీకి 6 శాతం ఓట్లు వేశారు. ఓసీలు బీఆర్ఎస్‌కి 47 శాతం, కాంగ్రెస్‌కి 25 శాతం, బీజేపీకి 13 శాతం ఓట్లు వేశారు. ఎం.ఐ.ఎంని మినహాయిస్తే 2014లో 60 శాతానికిపైగా ముస్లింలు కాంగ్రెస్ వైపు నిలబడితే, 2018 వచ్చేసరికి 80 శాతం మంది బీఆర్ఎస్‌కు మద్దతు పలికారు. ఇలా సామాజిక వర్గాల మద్దతు కోణంలో చూసినా బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్, బీజేపీలు చాలా వెనకబడి ఉన్నాయి. దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీలకు కులముద్రలున్నాయి. అయితే బీఆర్ఎస్ పార్టీకి మాత్రం కులముద్ర లేదు. కుటుంబ పార్టీగా మాత్రం పేరుంది. సమాజంలోని సకలజనులు, అన్ని సామాజికవర్గాలు బీఆర్ఎస్‌కు మద్దత్తిస్తుండటంతో ఒక బలమైన శక్తిగా మారింది.

## బీజేపీకి భవిష్యత్ ఉందా...?

బీజేపీ అగ్రనాయకత్వం ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలంగాణలో బీజేపీ అధికారం చేపట్టాలని గత రెండు సంవత్సరాలుగా వ్యూహరచనలు చేస్తున్నారు. వాస్తవానికి వారు ఎన్ని వ్యూహరచనలు చేసినా తెలంగాణలో బీజేపీ ఒక అడుగు ముందు రెండు అడుగులు వెనక్కు వేస్తున్నట్లుగా ఉంది.

2009 ఉమ్మడి రాష్ట్రంలో బీజేపీ నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు గెలిచారు. ఇందులో 2014లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే లక్ష్మీ నారాయణ ఓడిపోయారు. 2014లో టీడీపీతో పొత్తుపెట్టుకొని 45 సీట్లలో పోటీ చేస్తే 5 స్థానాల్లో మాత్రమే గెలిచింది. ఆ తర్వాత 2018 ఎన్నికల్లో రాజాసింగ్ మినహా మిగిలిన సిట్టింగులంతా ఓడిపోయారు. ఏకంగా 105 స్థానాల్లో బీజేపీ డిపాజిట్లు కోల్పోయింది. ఇది ఆ పార్టీ నిర్మాణ లోపానికి తార్కాణం.

2019 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నాలుగు స్థానాలు గెలుపొందింది. క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేస్తే ఈ నాలుగు పార్లమెంట్ స్థానాల పరిధిలో కూడా బీజేపీకి ఎమ్మెల్యేగా పోటీచేయడానికి తగిన అభ్యర్థులు లేరు. ఈ నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో 28 అసెంబ్లీ స్థానాలు వస్తాయి. అందులో కనీసం 8 స్థానాలను గెలిచే పరిస్థితి బీజేపీకి ఉందా? ఈ 28 స్థానాల్లో ఎంత మంది గట్టి అభ్యర్థులు ఉన్నారు?

2019 పార్లమెంట్ ఎన్నికల తరువాత అనేక మంది కాంగ్రెస్, బీఆర్ఎస్, ఇతర పార్టీల నుండి బీజేపీలో చేరారు. ఇలా చేరినవారిలో చాలా మందికి పార్టీ జాతీయనాయకత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తూ వారికి పదవులు కూడా కట్టబెడుతోంది. ఇలా పదవులు పొందినవారు వారివారి జిల్లాల్లో కానీ, వారి వారి నిజయోజకవర్గాల్లో కాని పార్టీ పటిష్టపరచడానికి ఏం చేశారో ఇప్పటివరకు జాతీయనాయకత్వం ఒక్కసారి కూడా సమీక్షించలేదు. కొత్తగా చేరిన నాయకులు వారి పాతవాసనలు వదలుకోలేక క్రమశిక్షణకు మారుపేరు అయిన బీజేపీలో గ్రూపుతగాదాలకు పాల్పడుతున్నారని మొదటినుండి సిద్ధాంతాన్ని నమ్ముకొని పనిచేస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ పనిచేయడంలో పూర్తిగా విఫలమయ్యింది. హుజురాబాద్, దుబ్బాక ఉపఎన్నికలలో గెలిచినా, అది అభ్యర్థుల బలమే తప్ప బీజేపీ బలం కాదని మునుగోడు ఉపఎన్నికతో తేలిపోయింది. బీఆర్ఎస్‌కి, బీజేపీ 'బీ' టీమ్ అని ప్రజల్లో ఉన్న అనుమానాన్ని కూడా నివృత్తి చేయలేకపోయింది. ఫలితంగా బీజేపీ పాల పొంగులా చల్లారిపోతోంది.

కనీసం 90 నియోజకవర్గాల్లో బీజేపీకి గుర్తుపట్టదగిన ఎమ్మెల్యే అభ్యర్థులే లేకపోడానికి ఆ పార్టీ వైఫల్యానికి నిదర్శనం. దీంతో ప్రస్తుతం బీజేపీ ప్రాతినిథ్యం వహిస్తున్న నలుగురు ఎంపీలు, ఒక్కొక్కరు తమ పరిధిలో కనీసం నాలుగు ఎమ్మెల్యే సీట్లయినా గెలిపించగలరా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. క్షేత్రస్థాయిలో ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే బీజేపీ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యే పరిస్థితి కనబడుతోంది.

తెలంగాణలో బీజేపీ పతనం కొని తెచ్చుకున్నదే. 1980 డిసెంబర్‌లో జరిగిన బీజేపీ మొదటి ప్లీనరిలో వాజ్‌పేయ్ మాట్లాడుతూ…“బీజేపీ ఒక విశిష్టమైన పార్టీ. ప్రజల మనసుల్లో విశ్వసనీయతను నెలకొల్పడం వల్లే మనం పార్టీని నిర్మించగలం. రాజకీయ వేదికపై ఆక్రమించుకున్న స్వార్థపరుల గుంపు నుండి మన పార్టీని వేరుగా ప్రజలు భావించగలగాలి. పదవులే మన లక్ష్యమని ప్రజలు అనుకోకూడదు. మనది కొన్ని విలువలపై ఆధారపడ్డ పార్టీ… పదవులు, హోదాలు, ఆర్థిక ప్రయోజనాల కోసం ఉన్మాదంతో ఎగబడేవారికి బీజేపీలో స్థానం లేదు” అని తేల్చి చెప్పారు. బలమైన సిద్ధాంతాలున్న బీజేపీ ఇలాంటి ప్రత్యేకతను తెలంగాణ నాయకులు ఏనాడూ పట్టించుకోలేదు. క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పుకునే బీజేపీలో ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా సాగుతున్నాయి. పార్టీ జాతీయ అధ్యక్షుడిపై, పార్టీలో నెంబరు 2 అయిన అమిత్‌షాపై రాష్ట్ర పార్టీ నేతలు పలు ఆరోపణలు చేసినా ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోలేకపోయారు. నూతన అధ్యక్షులు కిషన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో పలువురు నేతలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వారి అసంతృప్తిని బహిరంగపర్చడమే పార్టీలో లుకలుకలు ఇంకా కొనసాగుతున్నాయనడానికి తార్కాణం. అరువు నేతలు, ఫామ్‌హౌజ్ కొనుగోళ్ల ఎపిసోడ్, గ్రూపు రాజకీయాలు… ఇలా ఇవన్నీ వాజ్‌పేయ్ చెప్పిన మూల సిద్ధాంతాలకు వ్యతిరేకంగా సాగుతున్న రాజకీయాలే. దాని ఫలితమే తెలంగాణలో బీజేపీ పతనానికి ప్రధానకారణం!

## ఉనికి కోసం పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీలు …

తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వామపక్షాలు ప్రస్తుతం పోరాటాల గడ్డ తెలంగాణలో ఉనికి కోసం పోరాడుతున్నాయి. 2009లో టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలతో పొత్తు పెట్టుకొని బరిలోకి దిగి సీపీఐ(ఎం) ఒక స్థానం, సీపీఐ నాలుగు స్థానాలు గెలిచాయి. రాష్ట్ర విభజన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో సీపీఐ(ఎం) వైసీపితో, సీపీఐ కాంగ్రెస్‌తో జతకట్టి చెరోస్థానం గెలిచారు. అనంతరం వామపక్షాల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సీపీఐ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పార్టీ ఫిరాయించి బీఆర్ఎస్‌లో చేరారు.

రాష్ట్ర విభజన అనంతరం సీపీఐ(ఎం) కేడర్ చెల్లాచెదురవడంతో 2018 ఎన్నికల ముందు సీపీఐ(ఎం) నేతృత్వంలో కొత్తగా బీఎల్ఎఫ్ కూటమిని ఏర్పాటు చేశారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం "మహాజన పాదయాత్ర" పేరిట దాదాపు 3 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసినా ఆ పార్టీకి ఏ మాత్రం ప్రయోజనం చేకూరపోగా, బిఎల్ఎఫ్ ఏర్పాటు చేయడం ఆ పార్టీ చేసిన తప్పిదంగా వారి అంతర్గత సమీక్షల్లో ధృవీకించుకుఒని బిఎల్ఎఫ్‌కు మంగళం పాడారు. ప్రస్తుతం సిపిఐం(ఎం), సిపిఐ పార్టీలకు ఉన్న ఓటు బ్యాంక్ పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది. వారికి మద్దతు ఇచ్చే వర్గాలు లేకుండా పోయాయి. కాంగ్రెస్, టిడిపి, టీజేఎస్ మహాకూటమితో సీపీఐ జతకట్టి పోటీ చేసింది. ఎంత చేసినా ఇరుపార్టీల యత్నాలు నిష్ఫలమయ్యాయి. రెండు పార్టీలు ఒక్క సీటు కూడా సాధించకపోవడంతో అసెంబ్లీలో వారికి ప్రాతినిధ్యమే లేకుండా పోయింది. వామపక్షాలకు కంచుకోటగా ఉండే ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో కూడా ఆపార్టీలకు ఆశాజనకంగా లేదు.

## ఎంఐఎం విస్తరించేనా..?

దేశవ్యాప్తంగా విస్తరించాలని అనేక రాష్ట్రాల్లో పోటీ చేస్తున్న మజ్లీస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా 40కి పైగా స్థానాల్లో బరిలోకి దిగనున్నట్లు ఇటీవల ఆ పార్టీ అధ్యక్షులు అసాద్‌వుద్దీన్ ఓవైసి ప్రకటించారు. గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, బీహార్ తదితర రాష్ట్రాల్లో పోటీ చేసిన ఎంఐఎం బీజేపీకి ప్రయోజనం చేకూర్చి ఆ పార్టీకి 'బీ' టీమ్‌గా మారిందని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణలో ఆ పార్టీ పోటీపై ఆసక్తి నెలకొని ఉంది. తెలంగాణలో 12 శాతానికి పైగా ముస్లిం ఓటర్లు ఉండడంతో ఎంఐఎం ప్రభావం కచ్చితంగా ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎంఐఎంపై రెండు విధాలా విమర్శలున్నాయి.

బీఆర్ఎస్‌కు బీజేపీ 'బీ' అనే ప్రచారం జరుగుతుండడంతో ముస్లిం ఓటర్లు బీజేపీ వ్యతిరేకంగా బీఆర్ఎస్‌కు బదులు కాంగ్రెస్ వైపు మళ్లకుండా ఎంఐఎం ముస్లిం ఓటర్లలో చీలిక కోసం అత్యధిక స్థానాల్లో పోటీ చేస్తుందనే వాదన ఒకవైపు ఉండగా, ముస్లిం ఓట్లలో చీలిక తెచ్చి ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీకి ప్రయోజనం చేకూర్చినట్టు తెలంగాణలో కూడా చేస్తుందనే విమర్శలు కూడా ఉన్నాయి. ఏమైనా మజ్లీస్ పార్టీ ఈ సారి గతంలో గెలిచిన ఏడు స్థానాలను మించి పది సీట్ల వరకు గెలిచే విధాంగా ప్రణాళికలు రూపొందిస్తోంది. రాబోయే ఎన్నికల్లో మజ్లీస్‌కు నాలుగు శాతం ఓట్లు వచ్చే అవకాశాలతోపాటు, సీట్లు కూడా పెరిగే అవకాశం ఉంది.

## బీఎస్పీ, వైఎస్ఆర్‌టీపి నామమాత్రమే

రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో బీఎస్పీ గతంతో పోలిస్తే తెలంగాణలో బలపడింది. ఆయన బీఎస్పీ రాష్ట్ర బాధ్యతలు చేపట్టిన తరువాత కాలికి బలపం కట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ బీఎస్పీని పటిష్టవంతం చేయడానికి తనశాయశక్తుల కృషిచేస్తున్నారు. గ్రామగ్రామానికి బీఎస్పీ పార్టీని విస్తరించారు. ముఖ్యంగా విద్యావంతులైన యువతీయువకులు ఆయనపట్ల ఆకర్షితులవుతున్నారు. బీఎస్పీ పార్టీకి వచ్చే ఓట్లలో అధికశాతం కాంగ్రెస్‌పార్టీవే. బీఎస్పీ పొందుతున్న ఓట్ల కారణంగా కాంగ్రెస్‌పార్టీ కొంతమేరకు నష్టపోతోంది. దళితుల వర్గీకరణ ప్రభావం బీఎస్పీపై ఖచ్చితంగా ఉంది. దళితుల్లో  ఒక్క వర్గానికి సంబంధించినవారే ప్రవీణ్‌కుమార్‌తో జతకడుతున్నారు. ప్రవీణ్ కుమార్ సరైన స్థానాన్ని ఎంచుకొని పోటీ చేస్తే ఆయన మాత్రం గెలిచే అవకాశాలున్నాయి.

వైఎస్ఆర్ కుమార్తె షర్మిలా రాష్ట్ర వ్యాప్తంగా ఏ మహిళా చేయనివిధంగా పాదయాత్ర నిర్వహించిన ఆ పార్టీకి ఏ మాత్రం ప్రజల్లో ఆదరణ లేదు. కేవలం మీడియాలో మాత్రమే ఆ పార్టీ ఉనికి ఉంది. ఆమె ప్రత్యేక దృష్టి పెట్టిన పాలేరు నియోజకవర్గంలో సైతం పరిస్థితులు ఏమాత్రం అనుకూలంగా లేవు.

మరో ప్రధాన పార్టీ టీడీపీ కూడా ప్రస్తుతం తెలంగాణలో నామమాత్రంగా మారింది. గతంలో ఖమ్మంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి హడావుడి చేసినా ఆ పార్టీని తెలంగాణలో పట్టించుకునేవారే లేరు. ఇప్పటికే టిడిపికి మద్దతుగా ఉన్న ఓటర్లు అనేకమంది బీఆర్ఎస్ గూటికి చేరారు.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో ఉన్న రాజకీయపరిస్థితులపై  అధ్యయనం చేస్తే అధికార బీఆర్ఎస్ పార్టీ గొప్పతనం కన్నా, ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు వైఫల్యాలే కారణంగా నిర్ధారణకు రావొచ్చు. 2014 నుండి ఇప్పటివరకు తెలంగాణలో  రాజకీయ ఎజెండాను బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయిస్తుండగా  ఆయన ట్రాప్‌లో పడి తెలంగాణలోని అన్నీ పార్టీలు ఆయన ఎజెండాకు అనుగుణంగా నడుచుకుంటున్నాయి.

ప్రతిపక్షాలుగా కాంగ్రెస్, బీజేపీ విఫలమవ్వడానికి కారణాలేంటి అని ప్రశ్నించుకుంటే ... బీజేపీ అగ్రనేత ఎల్.కే అద్వానీ మాటలు గుర్తుకొస్తున్నాయి. 'ఈ సృష్టిలో ఉన్న అన్ని ప్రాణుల్లో లెమింగ్స్ అనే మూషిక జాతికి సామూహిక ఆత్మహత్యకు పాల్పడే లక్షణం ఉంటుంది. జనతా పార్టీలో నేతల ప్రవర్తనను పోల్చడానికి మరే ప్రాణిలో నాకు పోలిక దొరకలేదు' అని చెప్పారు. జనతా పార్టీ పతనానికి అద్వానీ చెప్పిన పోలికే ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ నాయకులకూ వర్తిస్తుంది.

ఎందుకంటే, రైతు రుణమాఫీ, డబుల్ బెడ్రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి, బీసీలకు రుణాలు... ఇలా పలు అంశాల్లో బీఆర్ఎస్‌పై ప్రజలకు తీవ్ర వ్యతిరేకత ఉంది. కానీ, గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లలో బీజేపీ, కాంగ్రెస్ ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకున్న పాపాన పోలేదు. ఉద్యమాలు నిర్మించి ప్రజలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేయలేదు. ఆత్మహత్య సదృశ్యంగా కుమ్ములాటలు, గ్రూపు రాజకీయాలతోనే కాలం వెళ్లదీస్తున్నారు.

### ఓటరు మనస్సులో ఏముంది...?

ఈ రోజు ఎన్నికల జరిగితే క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తే బీఆర్ఎస్ పార్టీ "హ్యాట్రిక్" సాధించే దిశగా కనిపిస్తోంది. కారు జోరును అడ్డుకోవడంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పూర్తిగా విఫలమవుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేక ఓటు చీలిపోవడం, కేసీఆర్‌కు సరితూగే నాయకుడు కాంగ్రెస్, బీజేపీ పార్టీలో ఎవరూ లేకపోవడం బీఆర్ఎస్ పార్టీకి కలిసి వచ్చే అంశాలు. శాస్త్రీయంగా తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై అధ్యయనం చేస్తే అన్ని పారామీటర్లలో బీఆర్ఎస్ పార్టీ ముందు వరుసలో ఉంది.

బీఆర్ఎస్ పార్టీ "హ్యాట్రిక్" విజయానికి రెండు షరతులు వర్తిస్తాయి. ప్రజా వ్యతిరేకత ఉన్న ఎంత మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను మారుస్తారు అన్నది మొదటి షరతుకాగా, ఎన్నికల క్యాంపెయిన్‌ను ఏ అంశాలపై నిర్వహిస్తారు, బీజేపీకి – బీఆర్ఎస్ 'బి' టీమ్ అనే అపవాదును ఎలా తొలగించుకుంటారు, అసమ్మతి నాయకులను ఏ విధంగా సంతృప్తి పరుస్తారు, 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో నెరవేర్చని వాటికి ఏం సమాధానం చెబుతారు? అన్న రెండో షరతుపై బీఆర్ఎస్ విజయావకాశాలు ఆధారపడి ఉంటాయి.

ప్రస్తుతం తెలంగాణలో క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పరిశీలిస్తే బీఆర్ఎస్ – కాంగ్రెస్ పార్టీ మధ్య ఓట్ల వ్యత్యాసం 9 నుండి 10 శాతం ఉండవచ్చు. ఈ ఓటు వ్యత్యాసం పరిగణలోకి తీసుకుంటే బీఆర్ఎస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టడానికి కావాల్సిన మెజార్టీని సునాయాసంగా సాధించే అవకాశాలు కనపడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీ పార్టీకి 13 నుండి 14 శాతం మాత్రమే ఓట్లు వచ్చే అవకాశం ఉంది. వీటిని గమనిస్తే రానున్న ఎన్నికల్లో కూడా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తెలంగాణలో అధికారం అందని ద్రాక్షే.

◆◆◆

PEOPLES PULSE
*an ear to the ground*

# Voting Preference Community wise

## Telangana

| S.n | Category | BRS | | | CONG | | | BJP | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 2014 | 2018 | 2019 | 2014 | 2018 | 2019 | 2014 | 2018 | 2019 |
| 1 | Upper caste | 27 | 47 | 14 | 27 | 25 | 32 | 46 | 13 | 41 |
| 2 | OBC's | 41 | 50 | 41 | 25 | 29 | 25 | 23 | 9 | 25 |
| 3 | SC | 33 | 53 | 51 | 17 | 30 | 36 | 19 | 4 | 5 |
| 4 | ST | - | 43 | 59 | - | 42 | 29 | - | 6 | 5 |
| 5 | Muslims | - | 33 | 43 | - | 34 | 42 | - | 1 | 2 |
| 6 | Reddy's | 52 | 42 | 31 | 7 | 43 | 21 | 15 | 7 | 33 |

- Source : CSDS - Lokniti
- In 2014 BJP Contested in Alliance with TDP

# Voting Preference Economic Class wise

| S.n | Category | BRS | | CONG | | BJP | |
|---|---|---|---|---|---|---|---|
| | | 2014 | 2019 | 2014 | 2019 | 2014 | 2019 |
| 1 | Poor | 45 | 48 | 26 | 28 | 19 | 13 |
| 2 | Lower | 36 | 44 | 21 | 30 | 21 | 19 |
| 3 | Upper | 28 | 25 | 26 | 18 | 27 | 43 |

- Source : CSDS - Lokniti
- In 2014 BJP Contested in Alliance with TDP

# CONGRESS LOSING SEATS SINCE 2009
## IN THE FOLLOWING ASSEMBLY SEGMENTS

| SNO | ASSEMBLY CONSTITUENCY | OLD DISTRICT |
|---|---|---|
| 1 | SIRPUR | ADILABAD |
| 2 | CHENNUR | ADILABAD |
| 3 | BELLAMPALLY | ADILABAD |
| 4 | MANCHERIAL | ADILABAD |
| 5 | KHANAPUR | ADILABAD |
| 6 | ADILABAD | ADILABAD |
| 7 | BOATH | ADILABAD |
| 8 | NIRMAL | ADILABAD |
| 9 | ARMOOR | NIZAMBAD |
| 10 | JUKKAL | NIZAMBAD |
| 11 | BANSWADA | NIZAMBAD |
| 12 | NIZAMBAD URBAN | NIZAMBAD |
| 13 | NIZAMBAD RURAL | NIZAMBAD |
| 14 | BALKONDA | NIZAMBAD |
| 15 | KAMAREDDY | NIZAMBAD |
| 16 | KORUTLA | KARIMNAGAR |
| 17 | DHARMAPURI | KARIMNAGAR |
| 18 | RAMAGUNDAM | KARIMNAGAR |
| 19 | PEDDAPALLI | KARIMNAGAR |
| 20 | KARIMNAGAR | KARIMNAGAR |
| 21 | CHOPPADANDI | KARIMNAGAR |
| 22 | VEMULAWADA | KARIMNAGAR |
| 23 | SIRICILLA | KARIMNAGAR |
| 24 | HUZURABAD | KARIMNAGAR |
| 25 | SIDDIPET | MEDAK |

| SNO | ASSEMBLY CONSTITUENCY | OLD DISTRICT |
|---|---|---|
| 26 | MEDAK | MEDAK |
| 27 | QUTUBULAPUR | RANGAREDDY |
| 28 | KUKATPALLY | RANGAREDDY |
| 29 | IBRAHIMPATNAM | RANGAREDDY |
| 30 | RAJENDRANAGAR | RANGAREDDY |
| 31 | MALAKPET | HYDERABAD |
| 32 | AMBERPET | HYDERABAD |
| 33 | NAMPALLY | HYDERABAD |
| 34 | KARWAN | HYDERABAD |
| 35 | CHARMINAR | HYDERABAD |
| 36 | CHANDRAYANA GUTTA | HYDERABAD |
| 37 | YAKUTPURA | HYDERABAD |
| 38 | BAHUDURPURA | HYDERABAD |
| 39 | KODANGAL | MAHABOOBNAGAR |
| 40 | NARAYANPET | MAHABOOBNAGAR |
| 41 | MAHABOOBNAGAR | MAHABOOBNAGAR |
| 42 | JADCHERLA | MAHABOOBNAGAR |
| 43 | DEVARAKADRA | MAHABOOBNAGAR |
| 44 | NAGARKURNOOL | MAHABOOBNAGAR |
| 45 | ACCHAMPET | MAHABOOBNAGAR |
| 46 | BOHNAGIR | NALGONDA |
| 47 | THUNGATURTHI | NALGONDA |
| 48 | PALAKURTHI | WARANGAL |
| 49 | NARSAMPET | WARANGAL |
| 50 | WARANGAL WEST | WARANGAL |
| 51 | WYRA | KHAMMAM |
| 52 | SATTUPALLY | KHAMMAM |

# BRS WON ABOVE 50% VOTE SHARE IN 2014 ASSEMBLY ELECTOINS

| SNO | ASSEMBLY CONSTITUENCY | BRS |
|---|---|---|
| 1 | CHENNUR | 50.79 |
| 2 | BELLAMPALLY | 61.76 |
| 3 | MANCHERIAL | 61.62 |
| 4 | JUKKAL | 51.63 |
| 5 | PEDDAPALLE | 57.33 |
| 6 | CHOPPADANDI | 58.13 |
| 7 | SIRICILLA | 58.36 |
| 8 | MANAKONDUR | 54.2 |
| 9 | HUZURABAD | 58.76 |
| 10 | HUSNABAD | 55 |
| 11 | SIDDIPET | 71.96 |
| 12 | MEDAK | 56.64 |
| 13 | SANGAREDDY | 52.63 |
| 14 | DUBBAKA | 53.57 |
| 15 | ALAIR | 52.79 |
| 16 | STATION GHANPUR | 57.83 |
| 17 | WARANGAL WEST | 59.31 |
| 18 | WARANGAL EAST | 59.82 |
| 19 | WARDHANNAPET | 66.15 |

# BRS WON ABOVE 50% VOTE SHARE IN 2018 ASSEMBLY ELECTOINS

| SNO | ASSEMBLY CONSTITUENCY | BRS |
|---|---|---|
| 1 | SIRPUR | 50.57 |
| 2 | CHENNUR | 53.06 |
| 3 | ARMUR | 51.37 |
| 4 | JUKKAL | 51.2 |
| 5 | BANSWADA | 53.46 |
| 6 | NIZAMBAD RURAL | 50.86 |
| 7 | KORUTLA | 51.63 |
| 8 | JAGITAL | 65.27 |
| 9 | CHOPPADANDI | 53.79 |
| 10 | VEMULAWADA | 54.7 |
| 11 | SIRICILLA | 70.89 |
| 12 | MANAKONDUR | 51.47 |
| 13 | HUZURABAD | 62.67 |
| 14 | HUSNABAD | 59.34 |
| 15 | SIDDIPET | 78.59 |
| 16 | MEDAK | 57.84 |
| 17 | NARAYANAKHED | 55 |
| 18 | ANDOLE | 52.61 |
| 19 | NARSAPUR | 57.54 |
| 20 | ZAHIRABAD | 51.14 |
| 21 | PATANCHERU | 54.41 |
| 22 | DUBBAKA | 54.36 |

| SNO | ASSEMBLY CONSTITUENCY | BRS |
|---|---|---|
| 23 | GAJWEL | 60.45 |
| 24 | MEDCHAL | 54.98 |
| 25 | MALKAJGIRI | 55.49 |
| 26 | QUTUBULLAPUR | 53.39 |
| 27 | KUKATPALLY | 52.3 |
| 28 | UPPAL | 51.53 |
| 29 | SERILINGAMPALLY | 51.22 |
| 30 | CHEVELLA | 55.96 |
| 31 | MUSHEERABAD | 50.42 |
| 32 | SANATNAGAR | 55.52 |
| 33 | SECUNDERABAD | 60.18 |
| 34 | SECUNDERABAD CONT | 56.7 |
| 35 | MAHABOOBNAGAR | 54.16 |
| 36 | JADCHERLA | 58.95 |
| 37 | DEVARAKADRA | 55.12 |
| 38 | WANAPARTHY | 60.31 |
| 39 | GADWAL | 52.6 |
| 40 | ALAMPUR | 56.83 |
| 41 | NAGARKURNOOL | 60.8 |
| 42 | ACHAMPET | 50.11 |
| 43 | DEVARAKONDA | 51.97 |
| 44 | NALGONDA | 53.22 |
| 45 | JANGON | 50.47 |
| 46 | PALAKURTHY | 59.19 |
| 47 | DORNKAL | 50.73 |
| 48 | PARKAL | 59.64 |
| 49 | WARANGAL WEST | 56.76 |
| 50 | WARANGAL EAST | 53.94 |
| 51 | WARDHANNAPET | 69.35 |

## CONGRESS WON ABOVE 50% VOTE SHARE IN 2014 ASSEMBLY ELECTIONS

| SNO | ASSEMBLY CONSTITUENCY | CONG |
|---|---|---|
| 1 | DORNAKAL | 51.11 |

## CONGRESS WON ABOVE 50% VOTE SHARE IN 2018 ASSEMBLY ELECTIONS

| SNO | ASSEMBLY CONSTITUENCY | CONG |
|---|---|---|
| 1 | YELLAREDDY | 54.31 |
| 2 | MANTHANI | 50.41 |
| 3 | MUNUGODU | 50.51 |
| 4 | MULUGU | 52.71 |
| 5 | PINAPAKA | 50.13 |

## MIM WON ABOVE 50% VOTE SHARE IN 2014 ASSEMBLY ELECTIONS

| SNO | ASSEMBLY CONSTITUENCY | MIM |
|---|---|---|
| 1 | KARWAN | 53.95 |
| 2 | CHARMINAR | 57.11 |
| 3 | CHANDRAYANAGUTTA | 59.19 |
| 4 | BAHUDURPURA | 79.2 |

## MIM WON ABOVE 50% VOTE SHARE IN 2018 ASSEMBLY ELECTIONS

| SNO | ASSEMBLY CONSTITUENCY | MIM |
|---|---|---|
| 1 | KARWAN | 52.88 |
| 2 | CHARMINAR | 53.36 |
| 3 | CHANDRAYANAGUTTA | 67.95 |
| 4 | BAHUDURPURA | 74.26 |

## BJP WON ABOVE 50% VOTE SHARE IN 2014 ASSEMBLY ELECTIONS

| SNO | ASSEMBLY CONSTITUENCY | CONG |
|---|---|---|
| 1 | AMBERPET | 55.7 |
| 2 | GOSHAMAHAL | 58.51 |



# PEOPLES PULSE

*an ear to the ground*

Flat No.402, Surabhi Complex, Opp. Lotus Hospital,
Lakdikapool, Khairathabad, Hyderabad - 500004.
peoplespulse.hyd@gmail.com

